వంటరితనం బాధ పెట్టే వయసొకటి ప్రతి మనిషి జీవితంలో వస్తుంది. ఏదో కావాలనే తపన, ఎవరిదో తోడు కావాలనే వాంఛ బలీయమై పోతుంది. ఆ తోడు నీడల సంగమం కోసం కళ్ళు వెతుకులాట సాగిస్తాయి. దొరికితే ప్రేమ పురాణం మొదలవుతుంది. లేక పోతే కోరిక ముదిరి పాకాన పడుతుంది.

నా జీవితం కూడా అదే త్రోవలో ఉంది.

నా పేరు సుబ్బారావు—

పద్మ స్నేహితురా లనడం కంటే, నా వన్ వే ట్రాఫిక్ లవ్ ఎఫైర్‌కి ఆధారమై కట్టెదుటే ఉన్న ఒక ఆడ జీవి అంటేనే బాగుంటుంది. ఆమె, నేను సముద్రం దగ్గర ఇసుకలో కూర్చున్నాం. ఎదురుగా సముద్రపు కెరటాలు ఎగిరెగిరి పడుతున్నాయి.

"నా గురించి మీ రేర్పచుకున్న అభిప్రాయం సరికాదని భావిస్తున్నాను" అంది పద్మ గంభీరంగా.

"కారణం?" సూటిగా అడిగాను.

"నే నేనాడూ ప్రేమ దృష్టితో వరిచయం పెంచుకో లేదు. కేవలం అన్నయ్యను మీలో చూశాను. భౌతికంగా దూరమైపోయిన నా సోదరుడ్ని మీ ముఖంలో చూడగలిగాను కనుకనే స్నేహం చే "స మీతో కలి "స తిరుగుతున్నాను."

దెబ్బతిన్నాను. పద్మను సూటిగా చూడలేక తల దించుకున్నాను. నే నూహించుకున్న సమాధానం తలక్రిందులైంది. తొందరపాటుతో 'నన్ను ప్రేమించావా, పద్మా?' అనడగటం, ఆమె జవాబు నా గుండెలపై నమ్మెట దెబ్బ కావడం భరించలేక పోయాను.

"సారీ, పద్మా!" పశ్చాత్తాపంతో అన్నాను.

"కలి "సతిరిగి నంతమాత్రంచేత ఒక ఆడపిల్ల తననే ప్రేమిస్తోం దనుకుని, పరవశంగా ఊహలలో తేలిపోవడం మీ మగ వాళ్ళకున్న అలవాటే నేమో!" పద్మ కటువుగా పలికింది.

"సారీ చెప్పానుగా! ఆ విషయం విడిచి పెట్టి ఇంకేమైనా మాట్లాడు, పద్మా!" ప్రాధేయ పడ్డాను.

రాని నవ్వుని బలవంతంగా పెదవుల మీదకు తెచ్చుకుంటే, వెర్రినవ్వే అవుతుంది. కలతపడిన హృదయం కూడా అంతే... అది సర్దుకోవాలంటే కొంత సమయం పడుతుంది. అందుకే మీరు నా మీ దేర్పచుకున్న అభిప్రాయం సమ "స పోయేవరకూ దూరంగా ఉంటేనే మంచిది. క్షమించండి. వస్తాను."పద్మ వెళ్ళిపోయింది.

సముద్రం నల్లబడుతోంది.

వానపల్లి సరస్వతి

తుఫాను రేగింది

"ఆడవాళ్ళ విషయంలో నే నోడి పోయాను, కిరణ్! ఆమె నిజమే చెప్పి ఉండొచ్చు. అంతమాత్రాన పద్మ గెలిచిందనీ, గర్వపడుతోందనీ కాదు. నహృదయంతో చెప్పిన నిజం ఆమెను మెచ్చుకునేలా ఉంది"కిరణ్‌కి °సిగరెట్ ఆఫర్ చేశాను.

అందుకుంటూ-"ఈ విషయంలో బాధపడటం నీ మనసుని శిక్షించడమే అవుతుంది కదా!" అన్నాడు.

"శిక్ష కావచ్చు, కాక పోవచ్చు. కాని, నే నోడి పోయాను, కిరణ్!" బాధగా అన్నాను.

అతను మాట్లాడలేదు. °సిగరెట్స్ అంటించాం. గుండెలనిండుగా భారంగా పొగ పీల్చాను. స్లోగా విడిచి పెట్టాను.

"నా కో మనసు కావాలి!" నిట్టూరుస్తూ అన్నాను.

కిరణ్ వింతగా చూస్తున్నాడు.

"నిజం,బ్రదర్!నా దో రకమైన మనస్తత్వం. నేను ప్రేమించబడాలి. ఆ ప్రేమ నా కొక్కడికే సొంత మవ్వాలి. ఆ ప్రేమ నిండిన మనసు నాకు కావాలి. ఇది కోరికే కావచ్చు, పిచ్చి అనీ అనుకోవచ్చు. ఫర్వాలేదు—" భావావేశంతో రెప్పలు మూతబడ్డాయి నాకు.

ఆలోచనల్లో లీలగా ఒక సంఘటన జ్ఞప్తికొచ్చింది.

గుర్తొచ్చిన గతం మరోసారి నన్ను క్రుంగదీ °సింది.

"మొదటి సారి సుమిత్ర చేతిలో ఘోరంగా ఓడిపోయాను. నాతో చనువుగా తిరిగింది. కవ్వించింది. నవ్వించింది. ప్రేమించిం దనుకున్నను. ఆమె నడిగాను. అవు నంటుం దనుకున్నాను. అనలేదు. మౌనంగా తలదించుకుంది. అంగీకారంగా భావించాను. కాలేజీ తెరిచారు. వెళ్ళిపోయింది. వారం రోజుల కామె దగ్గర్నుంచి ఉత్తరం అందుకున్నాను. ఏమని వ్రా °సిందో తెలుసా?" డైరీలో వదిలంగా దాచుకున్న లెటరు తీ °సి కిరణ్ కందించాను.

కిరణ్ చదవటం మొదలెట్టాడు-

"సుబ్బారావు గారికి,

నమస్కారములు.

మీ రడిగిన ప్రశ్నకు మీ ముఖం చూస్తూ సమాధానం చెప్పలేక, దూరంగా వెళ్ళిపోయి మీకీ లెటర్‌లో నా అభిప్రాయాన్ని వ్రాస్తున్నాను.

ప °సితనపు వయసు ఛాయ దాటని మీ కళ్ళు అమాయకత్వం చిందిస్తాయి. చిన్న పిల్లల భాష, భావాల్ని వ్యక్తం చేస్తాయి—తప్ప ఒక మగవాడిలో కన్నె పిల్ల లాశించే చిలిపి చూపులు కనబడవు. ఆమె ఒక సోదరునిలా చూస్తూందే గాని, ప్రియుని రూపం మీలో వెదకదు'

ఈ మాటల్లో లీనమై ఉన్న నా అభిప్రాయాన్ని అర్థం చేసుకోమని కోరుతున్నాను. నిజాన్ని చెప్పి మిమ్మల్ని బాధ పెట్టినట్లయితే మన్నించండి.

సదా మిమ్మల్ని సోదరుడిగా భావించే,

—సుమిత్ర."

"యవ్వనం నాలో తొలి మొగ్గలు వేస్తున్నవుటి సంగ తది. ఆ రోజుల్లో సుమిత్ర కళ్ళకి నేను వ °సిపాడిలా కనబడి ఉండొచ్చు. 'నా కళ్ళలో అమాయకత్వం చిన్న పిల్లల భాషా, భావాల్ని వ్యక్తం చేయవచ్చు. కానీ, నేను పెరిగాను. శారీరకంగా ఎంతో ఎదిగాను. అయినా, పద్మకు కూడా అమాయకంగానే కనిపించానా? అన్నగానే కనబడ్డానా?" అడిగా నతన్ని, లెట రందుకుంటూ.

"భిన్నాభిప్రాయం. దీనికే సు వ్విలా వ్యథ చెందటం నా కేమాత్రం నచ్చలేదు. అయినా, నాకు తెలీక అడుతున్నాను... పెళ్ళి చేసుకుని నీ భార్యను గాఢంగా ప్రేమించరాదూ?"

"పిచ్చివాడా! నా ఊహలు, భావాలు నీ కర్థం కావడం లేదు. పెళ్ళి కాకముందు ప్రేమలో థ్రిల్ ఉంది. మజాగా ఉంటుంది. ఒకరి కోసం ఒకరు జీవిస్తున్నామనే మధుర భావం తలెత్తుతుంది." ఉద్వేగంగా చెప్పాను.

"పెళ్లయితే ఆ భావం ఉండదనా నీ ఊహ?"

"నా దృష్టిలో అది బాధ్యత. ఒక బంధం. అంతే, దాంట్లో థ్రిల్ లేదు. నిషా ఉండదు. తప్పనిసరిగా నిబంధనలకు కట్టుబడి బాధ్యతలను మోయడమే తప్ప సంతోషం శూన్యం. ప్రేమ విషయమైతే అలా కాదు. దాంట్లో నిరీక్షణ, ఎదురు చూడటాలూ, తియ్యని ఊహలూ, అల్లిబిల్లి భావాలు ఎంతో మధురంగా ఉంటాయి."

"నాన్సెన్! నీది తప్పు భావన. ఇంటినుండి బయటకు వెళ్ళిన భర్త ఇంకా రాలేదేమని ఎదురు చూ సే ఇల్లాలి కళ్ళలో నిరీక్షణ కనబడదా? ఆరాధన నీ కర్థం కాదా? అది ప్రేమ కాదంటావా?"

"అనను కానీ, బంధంతో ఏర్పడిన బాధ్యతంటాను. అలాగే భర్తకూడా బయటి కెళ్ళినా, ఎక్కడి కెళ్ళినా- 'నా భార్య ఇంట్లో ఒక్కర్తే ఉంది, ఎలాగుందో-నని మధనపడుతుంటాడు. కాదంటావా?" అడిగాను.

"దారికిపోయావ్, ఫ్రెండ్! నీ ప్రశ్నలోనే నా అభిప్రాయం కూడా ఉంది. అలా ఒకరి గురించి ఒకరు ఆలోచించడమే నిజమైన ప్రేమకు నిర్వచనం."

"కిరణ్! నా దారి మళ్ళిస్తున్నావు. పెళ్ళి జరిగాకే ప్రేమ లభిస్తుం దంటావు. నే నొప్పుకోను. ప్రేమ పూలసౌరభం లాంటిది. విరి °సిన వెన్నెల వంటిది. నువ్వు మెచ్చుకుంటున్న పెళ్ళి అనే రెండక్షరాలే ప్రేమికులకు నిజమైన అడ్డుగోడ." ఆవేశంగా జవాబిచ్చాను.

"సారీ, సుబ్బారావు! ఇప్పటి ఈ క్షణాలలో నీకేం చెప్పినా అర్థం కాదు. ప్రేమించబడాలని ఒకే ఒక కోరిక నీ గుండెలో బలంగా చోటు చేసుకుంది. ప్రేమించబడడం గొప్ప వరమే కాని, నువ్వు ఓడిపోతున్నావు. దానితో నిరాశ చెందుతున్నావు. వద్దు... నీలో ఈ భావం చోటు చేసుకున్నంత కాలం క్రుంగిపోతావు. మరు °సకంగా పతన మవుతావు. నువ్వు దేవదాసులా మారటం నేను చూడలేను. నీ బ్రతుకులో వసంతం రావాలని, నేనూ ప్రేమించబడుతున్నాననే భావం, మరు °సక ధైర్యం తొందరలో నీకు °సద్ధించాలని ఒక స్నేహితుడుగా కోరుకుంటున్నాను. వస్తాను."

కిరణ్ వెళ్ళిపోయాడు.

గదిలో ఒంటరిగా మిగిలిపోయాను.

*** *** ***

"అమ్మా! టిఫిన్ రెడీయా?" °స్పీడుగా వంటింట్లోకి రాబోతూ గుమ్మం దగ్గ రాగిపోయాను.

కారణం-తెల్లపరికిణీ మీద ఎర్రని ఓణీ వేసుకున్న అమ్మాయి అమ్మ దగ్గర కూర్చునుండటం వల్ల. నామెదడుకి ఆమె ఎవరై ఉంటుం దన్నది తట్టలేదు. మేనమరు కూతురేమో అని అనుమానించాను. ఊహూ...నాకు తెలి °సినంతవరకు నాకు మేనమరు లనలు లేరు. మ రీమె ఎవరై ఉండాలి?"

"బాబూ! టిఫి నిదిగో! ఏమి టలా చూస్తున్నావు? ఈ అమ్మా యెవరో నీకు తెలుసా?" అమ్మ అడిగింది.

లోపలికి నడిచాను."నాకు తెలీదు" క్లుప్తంగా చెప్పి టిఫిన్ ప్లేటందుకున్నారు.

" °సితాకుమారి పిన్ని కూతురట ఈ అమ్మాయి. పేరు సుందరి. కాలేజీకి సెలవు లి స్తే అక్క దగ్గర కొచ్చింది..." అమ్మ చెపుతూంది.

సుందరి వైపు చూశాను. ఓరకంటితో నన్నే చూస్తోంది. నవ్వుని ఎర్రని పెదవుల మధ్య బంధించింది. 'ప్లీజ్, విడుదల చెయ్యండి' అనాలనుకున్నాను కానీ, అనలేకపోయాను. మరోసారి ఓడిపోవడం నా కిష్టం లేదు. అమ్మ అందించిన వేడి కాఫీ త్వరత్వరగా నోట్లో పోసుకుని లేచి వెళ్ళిపోయాను. తెరలు తెరలుగా నవ్వు వినిపించింది. అమ్మ శ్రుతి కలుపుతోంది. మా °స వేసుకుంటున్న నాకు వినుగే °సింది.

"ఏమండీ!" తియ్యని గొంతు. తలెత్తి చూశాను. ఎదురుగా ఆమె.



గది గుమ్మం దగ్గర నిలబడి అందంగా నవ్వుతోంది. చూపులు తిప్పుకున్నాను.

"ఏమి టిలా వచ్చారు?" అడిగాను.

"ఏం లేదు. మీ పేరు తెలుసుకోవచ్చా?" ప్రశ్నించింది.

"వచ్చు. సుబ్బారావు!" ఎందుకో నా గొంతులో తడబాటు.

"అందమైన పేరు!"

"వెక్కిరిస్తున్నారా?" బాధగా అడిగాను.

"ఎందు కలా అనుకుంటున్నారు?" ప్రశ్నే సమాధానం.

"మీ లాంటి అందమైన అమ్మాయిలు వేసే కామెంట్స్ విని!"

"నేనూ అందరిలాంటి దాన్నేనా?" అడిగింది.

"క్షమించాలి. ఆఫీసుకి టైమైంది. మీకు జవాబు చెప్పేందుకు సిద్ధంగా లేను, వస్తాను." ఖిన్నురాలైందేమోనని వెళ్ళిపోతూ ఆమెవైపు చూశాను. కళ్ళు మెరుస్తున్నట్లుగా ఉన్నాయి. అందంగా నవ్వుతోంది. తల దించుకుని వెళ్ళిపోయాను.

సాయంత్రం అయిదు దాటింది.

ఆఫీసు వదిలాక ఇంటికి చేరుకున్నాను. మెట్లక్కబోతూ అనుకోకుండా సీతాకుమారి అద్దెకుంటున్న పోర్షన్‌వైపు చూశాను.

గుమ్మానికి చేరగిలబడి, చేతులతో జడల్లుకుంటూ నన్నని చిరునవ్వుతో నన్నే చూస్తోం దామె. ఒక్క క్షణం గుండె లయ తప్పింది. గబగబా లోపలికి నడిచాను.

మనసు స్థిమితంగా లేదు. చల్లగాలి పీల్చుకుంటూ, సముద్రం చేస్తున్న గంభీర శబ్దాన్ని వింటూ, ఇసుకమీద బరువుగా అడుగు లేస్తున్నాను.

"హల్లో, సుబ్బారావుగారూ! బాగున్నారా?" తలవని తలంపుగా వచ్చిన ప్రశ్నవైపు తలెత్తి చూశాను.

ఎదురుగా సీతాకుమారి, ప్రక్కనే సుందరి.

"మీ దయవల్ల బాగానే ఉన్నాను." సీతాకుమారిని చూస్తూ అన్నాను.

"రండి... అలా కూర్చుందాం!" నవ్వుతూ ఆహ్వానించింది.

కర్చీఫ్ పరిచి దానిమీద కూలబడ్డాను. ముద్ద మందారంలా ఒదిగి కూర్చుం దామె.

"పరిచయం చెయ్య లేదనుకోకండి. ఈ అమ్మాయి నా కజిన్ సిస్టర్। పేరు సుందరి."

"విన్నాను." ఎటో చూస్తూ ముక్తసరిగా అన్నాను.

సముద్రంలో అలలు పైకి లేస్తున్నాయి. తిరిగి విరిగి వెనుకకు పోతున్నాయి.

"మాట్లాడుతూండండి. మాకాలేజ్ పిలుస్తోంది, వస్తాను." ఎవరో పిలిస్తే అటుగా వెళుతున్న సీతని 'ప్లీజ్ వెళ్ళొద్దు' అందామనుకున్నాను కానీ, అనలేకపోయాను. ఈలోగా సీత ఎవరినో కలుసుకుంది. మాఇద్దరి మధ్య కొద్ది క్షణాల మౌనం రాజ్యమేలింది.

"ఏమనుకోనంటే మిమ్మల్ని ఒక టడుగుదామనుకుంటున్నాను." నిశ్శబ్దాన్ని చీలుస్తూ అంది సుందరి.

"అడగండి!"

"మీ రేదో విషయంలో బాధ పడుతున్నట్లుగా కనబడుతున్నారు!"

ప్రశ్నా అది? ఏమో మాట్లాడకుండా ఊరుకున్నాను.

"మీ రెక్కడో ప్రేమ వ్యవహారంలో దెబ్బ తిన్నట్లుగా ఉంది."

అది నీ కనవసర మం' దా మనుకుని మౌనం వహించాను.

"పోనీ! నా గురించి మీరే మనుకుంటున్నారో తెలుసుకోవచ్చా?"

ఈ ప్రశ్నకు, ఆమె ప్రవర్తనకు అర్థం అంతుబట్టలేదు. ఆఫీసునుండి వస్తూంటే గుమ్మం దగ్గర నిలబడి నావంక చూస్తున్న సుందరి రూపం క్షణకాలం గుర్తుకొచ్చింది. అంటే...ఆమె నన్ను ప్రేమిస్తోందా?

నో... నమ్మకూడదు. చివరి క్షణాలలో సోదరుడిగా భావించానంటే, ఆత్మహత్య చేసుకోవాలి. మానిపోతున్న గాయం తిరిగి పుండుగా మారుతుంది. సుందరి ఆశగా చూస్తోంది. క్షణకాలం ఆలోచించాను. ఆవిధంగానే చెప్పెయ్యాలని నిర్ణయించుకున్నాను.

"ఏ మడిగారు?" ఆమె ప్రశ్న విననివాడిలా అడిగాను.

"నా గురించి మీ రేమనుకుంటున్నారో తెలుసుకోవాలని కుతూహలంగా ఉంది" అంది.

"చెప్పమంటారా... సూటిగా చెబుతున్నందుకు బాధపడరు కదా?"

"బాధపడే మనస్తత్త్వం నాకులేదు" అంది.

"మీలో వ సీతనం పోలేదు. అమాయకత్వం చిందుతున్న మీ కళ్ళు చిన్న పిల్లల భాషా, భావాల్ని వ్యక్తం చేస్తున్నాయి. నా కళ్ళకి మీరు మరీ లేతవయసు వారిలా కనబడుతున్నారు. ఇంకా..."

"చాలు... ఆపండి. ఇంక చెప్పొద్దు."

ఆగిపోయాను. ఒక ఆడది నామీ దువయోగించిన మాటల్నే మరొక ఆడదానిమీద ప్రయోగించాను. చాలు. నా కిప్పుడెంతో సంతోషంగా ఉంది. నానుండి ఇలాంటి సమాధాన మాశించని సుందరి నన్నే సోదరుడిలా భావించానని తప్పక చెబుతుందేమో! నాకు తెలుసు. సుందరి మరి నావంక కన్నెత్తి చూడదు. నిజమైన ప్రేమ నందించే మనసు కావాలని కోరుకుంటున్న వాడ్ని కాబట్టి సుందరి లాంటి యువతి కాదు నాకు కావల సింది.

సీత రావడంతో సుందరి లేచివెళ్ళిపోయింది.

చీకట్లు అలుముకుంటున్న సముద్రం వైపు చూస్తుండిపోయారు.

*** *** ***

సుందరి విషయంలో నా ఊహ, అంచనా తలక్రిందులైపోలేదు. ఆమె మళ్ళీ నాకు కనబడకపోవడం, ముఖం చూపించకపోవటమే అందుకు నిదర్శనం.

మా మాటల సందర్భంలో సుందరి విషయం



ప్రస్తావనకు రావడంవల్ల అమ్మ నడిగాను. సుందరి ఒకే ఒకసారి మా ఇంటికొచ్చి 'కాలేజీ తెరుస్తున్నారు. వెళ్ళొస్తానం'డని చెప్పి వెళ్ళిపోయిందట. వెళ్ళిన సంగతి నా కప్పుడే తెలి "సింది. ఆమెతో గడిపిన కొద్ది సమయం, అనుభూతి అంటూ ఏదీ మిగల్లేదు నాకు. మాట "సికంగా దగ్గరవలేదు కూడా! గుర్తుంచుకోదగ్గ సంఘటన లంటూ ఏమీ జరగలేదు. అందుకే ఆమెను మర్చిపోవాలని నిశ్చయించుకున్నాను.

వర్క్ పెరగటంతో ఆఫీసులో బిజీ ఐపోయాను. త్వరత్వరగా పేపర్స్ తిరగేస్తూ-ఇంపార్టెన్స్ విషయాల్ని నోట్ చేసుకుంటున్న సమయంలో ఫ్యూన్ ఓ కవరందించాడు. పని తొందరలో నా టేబుల్‌మీద పేపర్ వెయిట్ క్రింద పెట్టేశాను.

లంచ్ సమయంలో భోజనం చేస్తున్నప్పుడు గుర్తుకొచ్చింది కవరు విషయం. ఫ్యూన్‌కి చెప్పి టేబుల్ మీదున్న లెటరు తెప్పించి, తెరిచి చదవటం మొదలు పెట్టాను.

"ప్రియమైన సుబ్బారావు గారికి,

నమస్కారములు. నేనెవరో చెప్పనక్కరలే దనుకుంటాను. మీ హృ "లో అద్దెకుంటున్న "సతా కుమారి జ్ఞాపకముంటే, అవలీలగా నే నెవరో మీకు గుర్తుకొస్తాను. అవును. 'మీ' సుందరినేనని గురించారు కదూ! థాంక్ గాడ్—

'మీ' అంటున్నానని ఆశ్చర్యపోతున్నారా? ఎక్కువ విస్మయం చెందకండి. ఎందుకంటే ఎలాగూ మీ దాన్నయ్యే యోగం ఉంది గనుక. అత్తయ్య గారితో- అంటే మీ అమ్మగారితో అన్ని విషయాలు చెప్పేను. మన పెళ్ళికి ఆనందంగా వప్పుకున్నారు కూడా! ఇంకా ఏమన్నారో తెలుసా? కుందనపు బొమ్మలాం టమ్మాయి నాకు కోడలుగా రాబోతూంటే, వద్దని మూ ర్ఖంగా అడ్డు చెబుతానా? అని.

ఆరోజు సముద్రపుటినుకలో వెళ్ళు దూరుస్తూ, ఏవోగీతలు గీస్తున్న నన్ను మీ మాట లెంతో ఆకర్షించాయి. నేను వ "సదానిలా ఉన్నానని అనరు. గుర్తుందా? నాకూ అదేకావాలి. మీ కళ్ళకు వ "సదానిలా కనబడితేనే మంచిది. అప్పుడే నన్ను జాగ్రత్తగా కంటిపాపలా కాపాడుకుంటారు.

ఒక మనసు కావాలనే మీ తపన నా కర్థమైంది. అందుకే నా మనసు మీకే అంకిత మంటున్నాను. లోకంలో రకరకాల మనుషు లెదురవుతారు. విపరీతంగా ప్రవర్తిస్తారు. వాళ్ళ మనస్తత్వాలూ అదేలా ఉంటాయి. అంతమాత్రాన మీకు మీరుగా గిరిగీసుకోనక్కర్లేదు. బిగి "సపోయి కూర్చోవల "సిన అవసరమూ లేదు. ఎందరికో ఒకేలా కనబడిన మీరు నాకు మాత్రం...ష్!...చెప్పను.

తొలిరేయి మసక వెలుతురులో మన సమాగమం జరిగే వరకూ న స్పెన్స్...

నా మనసు మీదంటున్న,
మీ-సుందరి."

లెటరు మూ "సి, గ్లాసెడు నీళ్ళు గడగడా త్రాగేశాను. మరో గ్లాసుకోసం రంగన్నని పిలిచాను. వాడు రాలేదు. శబ్దం బయటకు రాని నా పిలుపు వాడికి వినబడలేదని నా అనుమానం.

**** **** ***

తనకే సొంతమైన ఒక మనసు కావాలనే చింతతో చిక్కి శల్యమైపోయిన సుబ్బారావుకి అందమైన మన సే దొరికింది. ఇంక ఢోకాలేదు. కొంచెం లావవుతాడు.

ఇలా అంటున్న దెవరు? మధ్యలో ఎవ రీ పాసకంలో వుడక అనుకుంటున్నారా?

క్షమించాలి. నేను ఈ కథారచయిత్రిని. సుబ్బారావు గురించి తెలుసున్న దాన్ని కావడంవల్ల నేను కూడా ప్రవేశించవల "సి వచ్చింది. సుబ్బారావుకి తెలియని రహస్య మొకటి నాకు తెలుసు. అది మీకు కూడా చెప్పకుండా ఉండలేను— ప్రేమ్లో నువ్వుగింజ నానదంటారు కదా!

కిరణ్ మీకు తెలుసు...సుబ్బారావు ప్రాణమిత్రుడు. సుందరి అతని చెల్లెలే... ఆఫ్‌కోర్సు...కజిన్ అనుకోండి. సుబ్బారావులో పేరుకుపోతున్న నిస్పృహ చూ "సి భరించలేక కథంతా సుందరికి చెప్పేశాడు కిరణ్. ఆ అమ్మాయి నాటకంలో పాత్రలాగా, ప్రక్కింట్లో చేరి, అతనికి చేరువై-ప్రేమ సామ్రాజ్యాన్ని జయించే "సింది.

ఇంకేముంది. సుబ్బారావు ముగ్గులో దిగిపోయాడు.

శుభలేఖలు వేయడమే తరువాతి ఘట్టం. ★



మాయొక్క విజేతలు: 8వ మరియు 9వ విజేత: ఉందవరి వెంకటేశ్వర్లు, గుంటూరు; 10వ విజేత: శ్రీ సత్యనారాయణ కిరాణా స్టోర్స్, భీమవరం; 11వ విజేత: తోట్ల శ్రీనివాస్, విజయనగరం.